# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS X -2017-18

## TELANGANA TELUGU (CODE-089)

## SAMPLE QUESTION PAPER

సమయం: 3 గంటలు | మార్కులు: 80

విభాగం – ఎ Section-A (10 Marks)

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. 5 x 2 = 10M

అనాదిగా తెలంగాణలో సాహిత్య అధ్యయన, అధ్యాపన కార్యకలాపాలకు సరైన పరిస్థితులు లేవు. అయినా ఎంతో మంది కవులు పుట్టి అమూల్య సాహిత్య సేవ చేశారు. నిజాం పరిపాలనతో పాటుగా ఈ ప్రాంతంలో పత్రికలు ఎక్కువగా లేకపోవడం వల్ల అటువంటి కవులు, మహనీయులకు గుర్తింపు లభించలేదు. ఇలా ప్రచారానికి నోచుకోని శతావధాని శిరిశినహళ్ కృష్ణమాచార్యులు వీరు ఆగష్టు పదమూడు 1905 సం॥లో జన్మించారు. వీరి స్వస్థలం నిజామాబాద్జిల్లా, మోర్తాడు. తల్లిదండ్రులు రంగనాయకమ్మ, వెంకటాచార్యులు. గురువంశమహాకావ్యం, ధర్మపురి సుప్రభాతాని, తత్త్వార్థ ప్రకాశిక, వేదాంత దీపం తదితరాలు కృష్ణమాచార్యుల సంస్కృత రచనలు. కళాశాలాభ్యుదయం, మనస్సందేశకావ్యం, ఆంధ్రమహానాటకం, రామానుజ చరిత్ర, రత్నమాల, చిత్రప్రబంధం మొదలైనవి తెలుగు సృజనలు. విశిష్టాద్వైత మతసంగ్రహం, స్వీయ కవితాజీవనం ఆయన వచన రచనలు. కృష్ణమాచార్యులు కోరుట్లలో మొదటి శతావధానం చేశారు. ఈ కోరుట్ల శతావధానంలోనే ఆయనకు కులకుంట్లశాస్త్రి చేతులమీదుగా నైజాం రాష్ట్ర ఆద్య శతావధాని అనే బిరుదు ప్రధానం చేశారు. జీయర్ స్వామి నుంచి ఉభయ వేదాంతాచార్య, అభినవ కాళిదాసు బిరుదులు స్వీకరించారు. ఆయన సాహితీకృషి భావితరాలకు తెలిసేలా చేయడమే ఈనాటి మన కర్తవ్యం.

ప్రశ్నలు

i. ఇరవయ్యో శతాబ్ద ప్రారంభంలో తెలంగాణలో కవులకు ఎందుకు గుర్తింపు లభించలేదు
   అ) పత్రికలవలన   ఇ) బ్రిటిష్ పరిపాలన వలన
   ఆ) పత్రికలు లేకపోవడం వలన   ఈ) ప్రజలు ఆదరించకపోవడం వలన

ii. నైజాం రాష్ట్ర తొలి శతావధాని ఎవరు?
   అ) శిరిశినహళ్ వేంకటాచార్యులు   ఇ) జీయరు స్వామి
   ఆ) శిరిశినహళ్ కృష్ణమాచార్యులు   ఈ) కులకుంట్ల శాస్త్రి

iii. కృష్ణమాచార్యులుగారి సంస్కృత సృజనలేవి?
   అ) గురువంశమహాకావ్యం   ఇ) స్వీయకవితా జీవనం
   ఆ) రామానుజ చరిత్ర   ఈ) ఆంధ్రమహానాటకం

iv. కృష్ణమాచార్యులుగారి తెలుగురచనలేవి?
   అ) వేదాంతదీపం   ఇ) ధర్మపురి ప్రభాతాని
   ఆ) తత్త్వార్థప్రకాశిక   ఈ) మనస్సందేశకావ్యం

www.careerindia.com

v. జీయరు స్వామి వారికిచ్చిన బిరుదు?

అ) ఉభయ భాషాప్రవీణ ఇ) అభినవ కాళిదాసు

ఆ) చిత్రప్రబంధ ఈ) ఆద్యశతావధాని

## విభాగం– బి **Section–B (14 Marks)**

2. క్రింది సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. 1 x 6 = 6M
ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసే వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే నష్టాన్ని తెలియజేస్తూ మట్టితో చేసిన గణపతి విగ్రహాల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా నమస్తే తెలంగాణ దినపత్రిక సంపాదకునికి శ్రీధర్, వివేకానందనగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా నుండి వ్రాసినట్లుగా లేఖ రాయండి.

3. అతివేగం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాన్ని నీవు చూడడం జరిగింది. ఆ ప్రమాదం వలన నీ మనసులో కలిగిన భావాలు ఏమిటి? దినచర్య (డైరీ) రూపంలో రాయండి. 1 x 4 = 4M

4. నీ పేరు సాహిత్య, ఆదిలాబాద్ జిల్లాలోని శాంతినికేతన్ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్నావు. మీ పాఠశాలలో జరిగిన ప్రథమచికిత్స అవగాహనా శిబిరం గురించి ఒక దినపత్రికకు నూఱు పదాలలో వార్తా నివేదికను తయారుచేయుము. 1 x 4 = 4M

జూలై1 – వైద్యుల దినోత్సవం – నగరంలోని ప్రముఖ వైద్యులకు – సన్మానం – ప్రథమచికిత్స గురించి ఉపన్యసించడం – వక్తృత్వపోటీ – ప్రథమ, ద్వితీయ బహుమతులు – ప్రధానోపాధ్యాయులచేతుల – మీదుగా అందుకోవడం

## విభాగం – సి. **Section–C (24 Marks)**

5. క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువున ఈయబడిన ప్రశ్నలకు క్రింద గల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి 3 x 1 = 3M

శంభుండో హరియో పయోజభవుడో చండాశుడో వహ్నియో

i. పై పద్యములో గల గణాలు ఏవి?
(అ) భ,ర,న,భ,భ,ర,వ (ఆ) మ,స,జ,స,త,త,గ
(ఇ) స,భ,ర,న,మ,య,వ (ఈ) న,జ,భ,జ,జ,జ,ర

ii. పై పద్యంలో యతిమైత్రి ఎన్నో అక్షరము?
(అ) 11వ అక్షరము (ఆ) 12వ అక్షరము
(ఇ) 13వ అక్షరము (ఈ) 14వ అక్షరము

iii. పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?
(అ) శార్దూలం (ఆ) ఉత్పలమాల
(ఇ) చంపకమాల (ఈ) మత్తేభం

6. క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరైన జవాబును ఎంచుకుని రాయండి. 3 x 1 = 3M

i. "ఆ చెర్వు నిండుగా నీలసముద్రమువోలె నీరు మోస్తుండది" ఇందు ఏ అలంకారము కలదు
(అ) అతిశయోక్త్యలంకారము (ఆ) క్రమాలంకారము
(ఇ) ఉపమాలంకారము (ఈ) అర్థాంతరన్యాసాలంకారము

ii. అర్థాంతరన్యాసాలంకార లక్షణము
(అ) చెప్పవలసిన దానికన్న ఎక్కువ చేసి చెప్పుట (ఆ) ఒక దానిని చూసి మరొకటిగా భ్రమించుట
(ఇ) సమర్థించ వలసిన అర్థాన్ని సమర్థించుట (ఈ) రమ్యమగు పోలికను చెప్పుట

www.careerindia.com

CAREERINDIA

iii. అతిశయోక్తి అలంకారమునకు ఉదాహరణ
(అ) ఒలింపిక్స్‌లో సింధూ, సాక్షి మాలిక్‌లు బ్యాట్మింటన్, కుస్తీ పోటీల్లో పతకాలు సాధించారు.
(ఆ) ఆ ఏనుగు నడగొండయా అన్నట్లున్నది.
(ఇ) శివాజీ కల్యాణదుర్గాన్ని సాధించాడు. ధీరులకు సాధ్యం కానిది లేదు కదా!
(ఈ) మల్లె సిగురేసి సిగ్గారి తీర్గ వన్నెలు వద్దుండది.

7. ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. 3 x 1 = 3M

i. అన్య పదార్థ ప్రాధాన్యత గలది
(అ) ద్వంద్వ సమాసం (ఆ) బహువ్రీహి సమాసం
(ఇ) రూపక సమాసం (ఈ) ద్విగు సమాసం

ii. ద్వంద్వ సమాసానికి ఉదాహరణ
(అ) ముక్కంటి (ఆ) కొత్తబాట
(ఇ) కోటి తెలుంగు కుర్రలు (ఈ) అర్ఘ్యపాద్యములు

iii. ఈ క్రింది వానిలో రూపక సమాస లక్షణం ఏది?
(అ) సంఖ్యాపూర్వకము
(ఆ) అన్యపదార్థ ప్రాధాన్యత కలది
(ఇ) ఉపమాన ఉపమేయమునకు అభేదం (తేడా లేనట్లు) చెప్పునది
(ఈ) ఉభయ పదార్థ ప్రాధాన్యం కలది

8. క్రింది ప్రశ్నల దిగువనిచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి 6 x 1 = 6M

i. ఆమ్రేడితము అనగా
(అ) దీర్ఘాక్షరము (ఆ) ద్విరుక్తము యొక్క పరరూపము
(ఇ) పూర్వ పరస్వరము (ఈ) అచ్చు అంతముగా కలది

ii. కర్మధారయ సమాసం అనగా
(అ) క్రియ, అవ్యయం (ఆ) సర్వనామము, క్రియ
(ఇ) అవ్యయం, విశేష్యములకగు సమాసం (ఈ) విశేషణ, విశేష్యములకగు సమాసం

iii. పడ్వాదులు
(అ) ఏమి, ఏది, ఏవి (ఆ) పడు, పట్టు,పడియె
(ఇ) పేద, బీద, జవ (ఈ) పిడుగు, పగలు, బయలు

iv. త్రిక సంధికి ఉదాహరణ
(అ) ఇవ్వీడు (ఆ) కవీశ్వరుడు
(ఇ) అయ్యదిటంకృతి (ఈ) ఊరుపల్లెలు

v. రుగాగమ సంధికి ఉదాహరణ
(అ) పావురాలు (ఆ) గోపురాలు
(ఇ) పుష్కరాలు (ఈ) పేదరాలు

vi. రెండు సార్లు పలుకబడు టకారము
(అ) ఆమ్రేడితము (ఆ) ద్విరుక్తటకారము
(ఇ) సంశ్లేషాక్షరము (ఈ) సంయుక్తాక్షరము

www.careerindia.com

9. ఈ క్రింది వాక్యాలలోని పర్యాయపదాలు గుర్తించి రాయండి. 3 x 1 = 3M

i. సరిహద్దు దాటి రాబోయిన శత్రువులను సైనికులు పొలిమేర వద్దే ఎదుర్కొన్నారు

ii. ఆకాశము లోని నక్షత్రాలలో ధ్రువతార ఎక్కువ వెలుగునిస్తుంది.

iii. అడవిలోని వేదండముల గుంపు తమ నాయకుడైన గజమును అనుసరిస్తున్నాయి.

10. క్రింది జాతీయాలలో రెండింటికిఅర్థాలు రాసి సొంతవాక్య ప్రయోగం చేయండి. 2 x 2 = 4M

i. పెడచెవిని పెట్టు

ii. గుండె చెరువగు

iii. కాలికి బుద్ధిచెప్పు

iv. కన్ను కుట్టు

11. క్రింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి 2 x 1 = 2M

i. ఉయ్యాలలో బిడ్డను పెట్టుకొని ఊరంతా వెతికినట్లు

ii. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు

iii. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లు

iv. పులిని చూసి నక్క వాతలు పెట్టుకొన్నట్లు

## విభాగము – డి Section–D (32 Marks)

12. క్రింది ప్రశ్నలలో రెండింటికి నూరు పదాలలో సమాధానములు రాయండి. 2 x 3 = 6M

i. ఎవరి భాష వాళ్ళకు వినసొంపు అను పాఠ్యభాగ రచయితను గూర్చి నీకు తెలిసినది రాయుము

ii. కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పులను విశ్లేషిస్తూ రాయండి

iii. సంపాదకీయాల్లోని భాష, శైలి ఎట్లా ఉంటుంది.

iv. గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు అనడానికి కారణాలు చెప్పండి

13. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని మూడింటికి అరవై పదాలలో సమాధానములు రాయండి 3 x 2 = 6M

i. మనుమరాలు మాటలు విని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు?

ii. అక్కడక్కడ నక్కలు అదునుగాస్తున్న జాడలు కనబడ్తున్నవి. అంటే మీకేం అర్థమైంది.

iii. సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు?

iv. తెలంగాణము ఈజిప్టువలె ప్రపంచ అంగడి అనడానికి కారణాలు రాయండి.

14. కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1 x 6 = 6M

i. కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
దలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండము
గలఁడే మాన్ప నొకండు? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

CAREERINDIA

ii. ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండంగుహల్గల్గవో
చీరానీకము వీథులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః
పూరం బేరుల బారదో, తపసులం బ్రోవంగ నీ వోపవో
చేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

15. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి నూరు పదాలలో సమాధానాలు రాయండి. 2 x 3 = 6M

i. జీవనభాష్యం పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి
ii. భిక్ష పాఠ్యభాగమును రచించిన కవిని గూర్చి నీకు తెలిసినది రాయండి
iii. వీరతెలంగాణా 'పాఠ్యభాగ' సారాంశమును మీ స్వంత మాటల్లో రాయండి
iv. పల్లెకు–నగరానికి గల తేడా ఏమిటి?

16. క్రింది ప్రశ్నలలో రెండింటికి నూట ఇరవై పదాలలో జవాబులు రాయండి 2 x 4 = 8M

i. రామ సుగ్రీవుల మైత్రిని గూర్చి రాయండి
ii. హనుమంతుడి సీతాన్వేషణ తీరును తెల్పండి
iii. రాముడు, వాలిని వధించిన విధమును తెల్పండి
iv. రామ రావణ యుద్ధాన్ని వర్ణించండి

–end–

www.careerindia.com